

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

గురువారం 15, మే 2025 పేజీలు - 8


### నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో

# 40 కోట్ల రూపాయలతో అదనపు బ్లాక్ నిర్మాణం

### - 82000 చదరపు అడుగులలో నిర్మించనున్న

### నూతన అదనపు బ్లాక్ పనులకు భూమి పూజ చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

### - అదనపు గదుల నిర్మాణంతో ఉద్యోగులకు అన్ని వసతులు : జిల్లా కలెక్టర్





**నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనాలను నిర్మించిన విషయం తెలిసిందే. నల్గొండ జిల్లాలో మాత్రం గతంలో నిర్మించిన పాత భవనంలోనే జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు, పలు జిల్లా అధికారుల కార్యాలయాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరం కేవలం 250 సీట్ల సామర్థ్యంతో ఉన్నందున తరచూ నిర్వహించే పెద్ద పెద్ద సమావేశాలు, సమీక్ష సమావేశాలకు ఈ హాలు సరిపోకపోవడం, డిఎంహెచ్ఓ, డీఈఓ వంటి మరికొన్ని కార్యాలయాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం బయట ఉండడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రస్తుతం కొనసాగుతున్న నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోనే 40 కోట్ల రూపాయలతో అదనపు బ్లాకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గత నెల 28న ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు అదనపు బ్లాక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అయితే బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నూతనంగా నిర్మించనున్న అదనపు బ్లాక్ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఏప్రిల్ 28న రాష్ట్ర రోడ్లు, భవనాలు, నీపారుదల శాఖ మంత్రులు,

మిగతా 2లో


# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





తిరుమలగిరి మేజర్ న్యూస్ ః తిరుమలగిరి మండలంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా పర్యటించారు. అందులో భాగంగా ఏఎస్ఆర్ రైస్ మిల్లును తనిఖీ చేసి కొనుగోలు సెంటర్ నుండి వచ్చిన ధాన్యం లారీలను వెంటనే దిగుమతి చేసుకోవాలని, హమాలీల సంఖ్య పెంచుకోవాలని సూచించారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించి రిజిస్టర్లను తనిఖీ చేసి నాణ్యత కలిగిన ధాన్యం గ్రేడింగ్‌ను ముందే రైతులకు తెలియజేయాలని సూచించారు. కొక్య నాయక్ తండాలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి నిర్మాణం కొరకు ఇసుక సకాలంలో అందుతుందా లని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఇంటి నిర్మాణం చేయాలని మేస్త్రీలకు సూచించారు. అనంతరం తొండ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యార్థుల యూనిఫామ్‌ల కుట్టు కేంద్రాన్ని సందర్శించి యూనిఫామ్‌లను నాణ్యతగా కుట్టాలని మహిళలకు సూచించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా నిర్వహించి పన్నుల పనుల్లో త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ బిల్డింగ్ నిర్మాణం, నూతన వాటర్ ట్యాంక్‌ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ ప్రసాద్, తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపిడిఓ లాజర్, మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రావు, ఏపిఎం మధుసుదన్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, ఆర్ఐలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం మొర్సుగూడెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమానికి హజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్సీ కోటిరెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలోని సాయిబాబా గుడి ప్రక్కన సాగర్ రోడ్డు నందు తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. నూతన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ సందర్భంగా కొబ్బరికాయలను కొట్టి, పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్సీని హాస్పిటల్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన తులసి హాస్పిటల్ లోని వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్,తాజా మాజీ వైస్ ఎంపీపీ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి, తిరుమలగిరి సాగర్ మండల మాజీ మండల అధ్యక్షులు బివి రమణ రాజు, మాజీ సింగల్ విండో చైర్మన్ బెడుదురి వెంకట్ రెడ్డి, హాలియా పట్టణ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు, హాజరీ గూడెం తాజా మాజీ ఉప సర్పంచ్ జలీల్,కర్నాటి సైదిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ మల్లు కృష్ణారెడ్డి, డాక్టర్లు సంతోష్ రెడ్డి,డెంటల్ డాక్టర్ రాఘవేంద్ర జలపాటి, రంగారెడ్డి, హాస్పిటల్ యజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.



సూర్య


# స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలి

## – గ్రామాలలో అస్తవ్యస్థంగా పాలన, ఇబ్బందులు పడుతున్న ప్రజలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలను వెంటనే నిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ పంచాయితీ సర్పంచుల పదవికాలం 2024 జనవరితో ముగిసిన, ఇప్పటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాలలో అభివృద్ధి కుంటు పడిందని, సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయితీ ఎన్నికల గడవు ముగిసి పదిహేను మాసాలు గడుస్తున్నా నేటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడంతో, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లేక పల్లెల్లో పాలన అస్థవ్యస్తంగా ఉందని అన్నారు. గ్రామాలలో సర్పంచులు లేక పోవడంతో సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గ్రామ పంచాయితీ కార్యదర్శులకు ఒక్కరికి మూడు నాలుగు గ్రామాలకు ఇంచార్జ్ లుగా బాధ్యతలు అప్పగించడంతో గ్రామాలలో పారిశుధ్యం, మంచినీటి సమస్యలు ఏర్పడుతున్నాయని అన్నారు. రాజ్యాంగ సవరణ 73 ప్రకారం ప్రతి గ్రామ పంచాయితీకి తప్పనిసరిగా ఐదెండ్ల కొక సారి ఎన్నికలు నిర్వహించ వలసి ఉన్నా, బీసీలకు 42/ శాతం రిజర్వేషన్ కల్పించాలని శాసన సభలో ఆమోదించినప్పటికి కేంద్రం అంగీకరించలేదన్న సాకుతో ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం చేయడం సరికాదని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

# మంచినీటి సరఫరా సక్రమంగా చేపట్టాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ఈ వేసవి కాలంలో మంచినీటి సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా సక్రమంగా సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ కె సతీష్ కుమార్ వార్డ్ ఆఫీసర్లను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య పనులు సక్రమముగా నిర్వహించవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ శ్రవణ్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ భద్రత కోసమే పోలీస్ యంత్రాంగం



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః ప్రజల రక్షణ భద్రత కోసమే పోలీస్‌యంత్రాంగం పని చేస్తుందని ట్రైనీ ఎస్ఐ సురేష్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సైబర్‌నేరాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సైబర్‌నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, గంజాయి,డ్రగ్స్, మత్తు పదార్ధాలు, మూఢనమ్మకాలు, రోడ్డు ప్రమాదాలపై ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనరసయ్య, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రభుత్వ భూములు గుడి బడి స్థిరాస్తులను కాపాడాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భూములు, గుడి, బడి స్థిరాస్తులను కాపాడాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుదే మధుసుధన్ యాదవ్ కోరారు. బుధవారం స్థానిక బిజెపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వ అధికారులు అసెస్మెంట్ చేసి రికార్డులో పొందుపరచాలని,గ్రామలలో గుడి,బడి, ప్రభుత్వ స్థలాల హద్దులను నిర్ధారించడానికి ముందుగా ఆ భూములను సర్వే చేసి, వాటిని గుర్తించాలని, ఆ తరువాత హద్దులను స్పష్టంగా గుర్తించి, ప్లాన్ చేసి, మ్యాప్ చేయాలన్నారు. అవసరమైతే, హద్దులను గ్రామసభలో చర్చించి, ప్రజల అభ్యంతరాలను తెలుసుకోవాలని,చివరకు హద్దులను స్థిరపరచడం ద్వారా, భూమి ఆక్రమణలను నివారించవచ్చని, ప్రభుత్వ భూములను రక్షించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి రాదారపు మల్లేశం, గుంటి సతీష్, లేలెల్ల బాలనర్సయ్య, నల్ల పోగుల వెంకటేష్, బత్తిని సతీష్, నాయిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పదంగా వ్యక్తి మృతి



వలిగొండ, మేజర్‌న్యూస్ : అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన సంగెం గ్రామంలోని భీమలింగం మూసి వంతెన వద్ద సంఘటన చోటు చేసుకుంది ఎస్సై వి.యుగేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం సంగెం గ్రామ పంచాయతీ కార్యదర్శి కుకుడాల జితేందర్ రెడ్డి తెలిపిన సమాచారం మేరకు స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మూసి నుండి చనిపోయిన వ్యక్తిని బయటకు తీసి గుర్తించగా భువనగిరి మండలం సింగన్నగూడెం గ్రామానికి చెందిన బేర సురేష్ 45 సంవత్సరాలుగా గుర్తించారు. మృతుని మెడపై చుట్టూ గాయాలతో పాటు శరీరంపై అనేక గాయాలు కావడంతో పలు అనుమానాలు తావిస్తుంది స్థానిక ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపారు.

# 40 కోట్ల రూపాయలతో అదనపు బ్లాక్ నిర్మాణం

(మొదటిపేజీ తరువాయి)

ఇతర ప్రజాప్రతినిధులు కలెక్టరేట్లో నిర్మించనున్న అదనపు బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, 40 కోట్ల రూపాయలతో 82,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో జి, ప్లస్ టు విధానంలో ఈ అదనపు బ్లాక్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ బ్లాకులో అవసరమైన మౌలిక సదుపాయాలు, ఎలివేషన్, అత్యాధునిక డిజైన్లతో భవనాన్ని నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న 250 సీట్ల సామర్థ్యం కలిగిన సమావేశ మందిరం సమీక్ష సమావేశాలకు, ఇతర పెద్ద పెద్ద సమావేశాలకు సరిపోవటం లేదని తాను ఆర్అర్బీ శాఖ మంత్రి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే అదనపు బ్లాక్‌ను మంజూరు చేయడం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన అదనపు బ్లాకు భవన నిర్మాణాన్ని ఎనిమిది నుండి పది నెలల వ్యవధిలో పూర్తి చేయనున్నామని ఆమె వెల్లడించారు. ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, రోడ్లు, భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, సూపరింటిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్లు ఫణిజా, గణేష్, ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై.అశోక్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు శాస్త్రయుక్తంగా పూజలను నిర్వహించి అదనపు బ్లాక్ నిర్మాణ పనులను ప్రారంభించారు.

# మే 19న జరుగు సుందరయ్య విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

## సిపిఎం



వలిగొండ, మేజర్‌న్యూస్ : ఈనెల 19న భువనగిరిలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో జరుగు సుందరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం సందర్భంగా జరుగు అమరవీరుల కుటుంబాల ఆత్మీయ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు కోరారు.బుధవారం మండల పరిధిలోని గోకారం, వలిగొండ గ్రామాల్లో అమరజీవి చెర్క జగన్నాథం,అమరజీవి వేముల మహేందర్ కుటుంబ సభ్యులకు ఆహ్వానాలు అందించిన సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత మొదటి పార్లమెంటు ప్రతిపక్ష నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయం భువనగిరిలో విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా సిపిఎం ఉద్యమాల్లో పాల్గొని అసువులు బాసిన త్యాగదనుల స్మరించుకునేందుకు,వారి ఆశయాలకు పునరంకితమై వారి స్పూర్తితో మరిన్ని ఉద్యమాలకు శ్రీకారం చుట్టేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా ప్రజాసంఘాల ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు, ఉద్యమంలో డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో పనిచేస్తూ అమరులైన కుటుంబ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, కూర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్,పార్టీ నాయకులు పబ్బు నారాయణ, వేముల లక్ష్మయ్య, పబ్బు నరసింహ, పబ్బు యాదగిరి, దేశపాక బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు

# విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయవద్దు

## ఎన్ఎస్‌యుఐ యదాద్రి భువనగిరి



భువనగిరి, మేజర్‌న్యూస్ : జిల్లాలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఎలాంటి షరతులు లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని ఈరోజు జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారికి ఎన్ఎస్‌యుఐ నాయకులు సురుపంగ చందు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సురుపంగ చందు మాట్లాడుతూ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్లాగ్ పరీక్షలకు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను తీవ్ర ఆందోళనలకు, ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కళాశాలలో చేర్చుకునేటప్పుడు ఎలాంటి ఫీజులు ఉండవని కేవలం పరీక్ష ఫీజు మాత్రమే చెల్లించాలని చెప్పి నేడు అదనపు ఫీజు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తున్నారని, హాల్ టికెట్లు ఎందుకు ఇవ్వరు అని విద్యార్థులు యాజమాన్యాలను అడిగితే వారిపై అహంకారపు దూషణలకు పాల్పడుతున్నారని, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, విద్యార్థుల దగ్గర నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, దీనివలన పేద విద్యార్థులు డిగ్రీ పరీక్షలకు దూరం అవుతున్నారని, వీటిపై అధికారులు దృష్టి సారించి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని ఎన్ఎస్‌యుఐ పక్షాన కోరడం జరిగింది.

# సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయాలి



గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: ఈ నెల 17వ తేదీన మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో జరిగే సిపిఐ మండల 15వ మహాసభలో సిపిఐ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మండల పరిధిలోని గానుగబండ గ్రామంలో సిపిఐ మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన పార్టీ శ్రేణులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలుగా పేద ప్రజల హక్కుల కోసం, భూమి,భుక్తి కోసం చేస్తుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిందని, ఓట్ల కోసం, సీట్ల కోసం కాకుండా ప్రజల సేవ కోసం పనిచేసే పార్టీ ఒక సిపిఐ మాత్రమేన ఆయన అన్నారు. సిపిఐ శ్రేణులు పాల్గొని సిపిఐ మండల మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్ర మంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరి వెంకటరెడ్డి, ఈద సైదులు,అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, పాలెల్లి సైదులు,పోకల ఆంజనే యులు,షేక్ హిమాంబి,పోకల నరసింహారావు ,పంగ సైదులు,నిమ్మల వెంకటేశం, తాళ్ల తిరపయ్య ,షేక్ ఖాసీం సాహెబ్, షేక్ చిన్ని పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురేష్‌బాబు పుట్టినరోజు వేడుకలు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు పుట్టినరోజు వేడుకలు బుధవారం బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యాలయం నందు ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి మఖ్య అతిథిగా పాల్గొని సురేష్‌బాబుచే కేక్‌కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో దొండపాటి అప్పిరెడ్డి,చెన్నబోయిన సైదులు, అనంత శ్రీను, ఇంజమూరి రాములు,రాజేష్, బిఆర్ఎస్ పట్టణ నాయకులు,కార్యకర్తలు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదలకు ఎంతో మేలు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః సిఎం సహాయనిధి పథకం ఎంతో మేలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని యాదగిరిపల్లికి గ్రామానికి చెందిన గార్లపాటి రామిరెడ్డికి మంజూరైన రూ.60వేలు, సంకినేని యాకయ్యకు మంజూరైన రూ.34వేల విలువగల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను వారు అందచేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి అప్పనబోయిన వెంకటయ్య, మాజీ వార్డు మెంబర్లు వెంకన్న, యాదగిరి, చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రవి, శ్రీనివాస్, శేఖర్, స్వామి పాల్గొన్నారు.

# దాసన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేసిన ప్రదీప్ గౌడ్






బీబీనగర్,మేజర్,న్యూస్‌: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో మాజీ సర్పంచ్ తంతరపల్లి రాందాస్ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు తంతరపల్లి ప్రదీప్ గౌడ్ నిర్వహిస్తున్న దాసన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పదవ తరగతి పరీక్షలో గ్రామ మొదటి స్థానం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి 4500,ఉత్తీర్ణత పొందిన 22 మంది విద్యార్థిని,విద్యార్థులకు ఒక్కొక్కరికి 2వేల రూపాయలతో పాటు కాలేజీ బ్యాగ్‌ను అందజేశారు.అనంతరం దాసన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తండ్రి జ్ఞాపకార్థం తంతరపల్లి ప్రదీప్ గౌడ్ పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు తన సొంత నిధుల ద్వారా విద్యార్థులను ప్రోత్సహించడానికి,వారి విజయాలను గుర్తించడానికి నగదు బహుమతి అందజేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.ప్రదీప్ గౌడ్ గ్రామ ప్రజలకు చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ సందిగారి బస్వయ్య,మాజీ ఎంపీటీసీ బొమ్మగోని బస్వయ్య గౌడ్,భువనగిరి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ అల్వా మోహన్ రెడ్డి,ఆలయ కమిటి మాజీ చైర్మన్ అల్వా వీరా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అల్వా రామకృష్ణా రెడ్డి,బొమ్మగోని రాములు,బుర్రి బాలచందర్ గౌడ్,వాకిటి యాదిరెడ్డి,బద్దం అంజయ్య,అలేటి బలరాం,సదానందం,నడికుడి వెంకటేష్,నడికుడి మల్లేష్,పరమేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,కొలను నిఖిల్ రెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌:అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు అన్నారు.బుధవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటి పరిధిలోని ఐదవ వార్డుకు చెందిన దాసరి యాదగిరికి సిఎంఆర్‌ఎఫ్ నుండి మంజూరైన రూ. 60 వేల విలువైన చెక్కును మల్లిఖార్జున్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం సహాయనిధి పథకం పేదలకు వరలాంటిదని,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మెంబర్ లచ్చిమళ్ల నాగేశ్వరరావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొత్తూరు క్రాంతికుమార్ పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలు శాశ్వత పరిష్కారం అయ్యేలా చూడాలి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః ప్రజలు అధికారుల దృష్టికి తీసుకవచ్చిన సమస్యలు మరలా పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు.బుధవారం మండలంలోని అన్నారం గ్రామంలో తాగునీటి, విద్యుత్ సమస్యలపై అధికారులతో కలసి గ్రామస్తుల సమక్షంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామస్తుల నుండి సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఎమ్మెల్యే తమ గ్రామానికి వచ్చి సమస్యలు తెలుసుకున్నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బిజెపి మండల నూతన కమిటీ ఎన్నిక

చిట్యాల, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ చిట్యాల మండలం నూతన కమిటీ బుధవారం బిజెపి మండల అధ్యక్షుడు పీక వెంకన్న ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా గుంటోజు నాగాచారి, ఉయ్యాల లింగస్వామి, గడిగల కోటేష్, నర్ర మాధవి, ప్రధాన కార్యదర్శిగా గరిసె నగేష్, పున్న విష్ణు, కార్యదర్శులుగా బుంగ రాజేందర్, ఆకుల వెంకన్న, కే.ప్రేమలత, కే.నరసింహ, కోశాధికారిగా సిద్దగోని అశోక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పీక వెంకన్న మాట్లాడుతూ అధ్యక్షుడు పీక వెంకన్న మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీని బలోపేతం చేయవలసిందిగా దిశా నిర్దేశం చేశామని తెలిపారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో బుధవారం ఆర్జిత సేవలు పునః ప్రారంభం ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమై నాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.

సూర్య



# సెల్‌ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి

## - మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి

## - సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడికి అప్పగించిన ఎస్ఐ



మునుగోడు, మేజర్‌న్యూస్ : సెల్ ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలనీ మునుగోడు ఎస్ఐ ఇరుగు రవి బాధితులకు సూచించారు. మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన బాతరాజు సత్తయ్య ఇటీవల తన సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు.సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి పోయిన సెల్ ఫోన్‌ను గుర్తించి బుదవారం స్టేషన్‌లో బాధితునికి అప్పగించినారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, దీనిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా ఎవరికైనా మొబైల్‌ఫోన్‌లు, ఇతర వస్తువులు దొరికితే వాటిని సమీప పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాలని, అంతే కాని వాటిని తమ వద్ద ఉంచుకోవడం నేరమని తెలిపారు. ఈ సందర్భంగా సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ట్రేస్ చేసిన కానిస్టేబుల్ నోముల బాలాజీని ఎస్ఐ అభినందించారు. పోగొట్టుకున్న సెల్ ఫోను అందజేసిందుకు పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపాడు.

## దళిత మోర్చా మండల అధ్యక్షులు

# పందుల యాదయ్యను పరామర్శించిన బిజెపి నాయకులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణ కేంద్రానికి చెందిన మునుగోడు మండల దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య ఇటీవల హార్ట్ స్ట్రోక్ చికిత్స చేయించుకొని ఇంటికి చేరుకన్నారు.విషయం తెలుసుకున్న మునుగోడు మండల అధ్యక్షులు పెంబల జానయ్య బుదవారం ఆయన స్వగృహానికి వెళ్ళి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రూ.10,000/- రూపాయలు ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బొబ్బిలి యాదయ్య, సీనియర్ నాయకులు కంభంపాటి నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్ గౌడ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్ ,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఒడిగస్వామి, బూత్ అధ్యక్షులు పోల వెంకన్న, పెరుమాళ్ళశ్రీరామ్, సందీప్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి

## ప్రెస్‌క్లబ్ జిల్లా కార్యదర్శి పెద్ది నరేందర్



చిట్యాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియు డబ్ల్యూజె) అనుబంధ ప్రెస్‌క్లబ్ జిల్లా కార్యదర్శిగా చిట్యాల మున్సిపాలిటీకి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పెద్ది నరేందర్ నియామకమయ్యారు. జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి బుదవారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు. జిల్లా జర్నలిస్టులకు, జిల్లా కమిటీకి ఇతోధిక సేవలను అందించాలని ఈ సందర్భంగా నరేందర్‌కు ఆయన సూచించారు. జిల్లా యూనియన్ ఆదేశానుసారం తాను పని చేస్తానని, నా దృష్టికి వచ్చిన పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నరేందర్ పేర్కొన్నారు. అభినందనలు టీయుడబ్ల్యూజే అనుబంధ ప్రెస్‌క్లబ్ జిల్లా కార్యదర్శిగా నియామకమైన పెద్ది నరేందర్‌ను నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శాలువాకప్పి అభినందనలు తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ళ బయన్న, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మెండే వెంకన్న, పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్ నాయకులు ఏళ్ల వెంకన్న, జక్కలి మహేష్, కూనూరు మధు, సూరేపల్లి సూర్యనారాయణ, అమరోజు వెంకన్న, మెహర్ బాబ, జిట్ట మల్లేష్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద గల డివైడర్ కు ఎదురుగా గల సర్వీస్ రోడ్డులో సాగర్ వాటర్ లైన్ మ్యాన్ హెూల్స్ తెరిచి ఉండడంతో సర్వీస్ రోడ్డు నుండి వచ్చే వాహనాలకు, ప్రయాణికులకు ఇబ్బందిగా ఉండి ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉన్నందున దీనిని వెంటనే మూసివేయాలని మున్సిపల్ అధికారులను స్థానికులు కోరుతున్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పాలడుగు గ్రామానికి చెందిన సీనియర్ రిపోర్టర్ పబ్బు కృష్ణ అక్క బావ కుంభం రజిత జగదీష్ కుమార్ కూతురు సాగరి వివాహం ఉప్పల్ నాగోల్‌లోని శిల్పారామం ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలకు పలువురు ప్రముఖులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బూరుగు నవీన్ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీరాములు, ఏజేఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎలిమినేటి జంగారెడ్డి, సూర్య రిపోర్టర్ నాగేల్లి వలి, మాజీ మత్స్యగిరి, గుట్ట డైరెక్టర్ పోలేపాక బిక్షపతి, కానుక రిపోర్టర్ రెబ్బ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నాయకుడు రత్నాపురం శ్రీశైలం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయాదశత శుభాకాంక్షలు తెలియజేశారు. రత్నాపురం శ్రీశైలం శ్రీశ్రీశ్రీ దక్షిణేశ్వర స్వామి దేవాలయ చైర్మన్‌గా భారతీయ జనతా పార్టీ చిన్ననాటి నుండి ఎంతో కష్టపడుతూ అనేక రకమైన బాధ్యతలు నిర్వహిస్తూ అటు పార్టీకి ప్రజలకు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతి విషయంలోనూ వెంబడే స్పందించి అటు ఆధ్యాత్మికంగా అనేక రకమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మనసులలో ప్రేమ భావాలతో ముందు వెళ్తున్నటువంటి రత్నాపురం శ్రీశైలంకి జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఎరుగని సంతోష్, వాసా నర్సింగ్, రత్నాపురం విక్రమ్,మహేష్ భువనగిరి పట్టణ ప్రముఖులు మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు హాజరు ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలు భగవంతుని కృప కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని చేసే ప్రతి పని విజయవంతంగా ముందుకు సాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేసవి కాల శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఆర్.ఐ.మనోహర్





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవికాలం శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ఐ మనోహర్ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో సెలవుల్లో బయటికి వెళ్లకుండా సెల్ ఫోన్లు చూడకుండా హై స్కూల్ మార్నింగ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేసవి కాల శిక్షణ శిబిరంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించి రాబోయే రోజుల్లో పెద్ద క్రీడాకారులుగా విజయం సాధించాలని అన్నారు అంతేకాకుండా క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు శిక్షణ కాలం పూర్తయ్యేంతవరకు అందరూ పాల్గొని వేసవి కాల శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు అదేవిధంగా తన వంతుగా ఈరోజు క్రీడాకారులకు పండ్లు పంపిణీ చేశారు వారికి హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిలు నాగేల్లి వలి ఉపాధ్యక్షులు శ్రీకాంత్ సభ్యులు ఎడవల్లి అనిల్ మాయామ ఉపాధ్యాయులు గంధ మల్ల స్వామి రాజ్ సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ పోలేపాక సాయికుమార్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలి



మునగాల, మేజర్‌న్యూస్ : కోదాడ డిపో నుండి మునగాల మండల కేంద్రము మీదుగా గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి, వెలిదండ, కీతవారిగూడెం, హుజూర్‌నగర్ వరకు బస్సు సౌకర్యం లేక నాలుగు మండలాల, రైతులు, ప్రజలు, వృద్ధులు, వికలాంగులు విద్యార్థినీ, విద్యార్థులు వ్యాపారస్తులు, చాలా తీవ్రమైన ఇబ్బంది గురివుతున్నారు. జూన్ నెలలో కాలేజీలు, స్కూల్స్, ఉన్నందున విద్యార్థిని, విద్యార్థులకు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు. గతంలో స్థానిక ఎమ్మెల్యేకి విన్నవించడం జరిగింది. తక్షణమే రెగ్యులర్ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ రావు కొక్కిరేణి సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ కోదాడ టౌన్ కార్యదర్శి మిట్టగడుపుల ముత్యాలు, గ్రామశాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు, నందిగామ సైదులు, రేఖ లింగయ్య పాల్గొన్నారు.

## జోడు సేవల రద్దు పై ఖండన

### కర్రే ప్రవీణ్ బీజేపీ పట్టణ అధ్యక్షులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానానికి రేపు ప్రపంచ సుందరిమణులు వస్తున్నారని స్వామివారి యొక్క జోడు సేవలు రద్దు చేయడానికి మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎందుకంటే ఎవరో సుందరిమణులు వస్తున్నారు. అని చెప్పి స్వామివారి సేవలకు ఆటంకం కలిగించడం ఆక్షేపనీయం వాళ్ల కోసం దేవస్థానం నుండి ఎందుకు వృధా ఖర్చులు చేస్తున్నారు. దీనిపైన శ్వేతపత్రం విడుదల చేయాలి. సంబంధిత ఆఫీసర్లు తక్షణం స్పందించి ఆ యొక్క సేవలను పునరుద్ధరించాలి రాష్ట్రంలో ఎన్నో సమస్యలు పెట్టుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీళ్ళని ఇలా రాష్ట్ర మొత్తం తిప్పి డబ్బులు వృధా చేయడం మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. పవిత్ర పుణ్యక్షేత్రాలు అయిన హిందూ దేవాలయాల్లో ఇలాంటి సాంప్రదాయాన్ని ప్రోత్సహించడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం.

## దశధినకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మూటకొండుర్ మండలం, మాటూరు గ్రామ బిఆర్ఎస్ నాయకులు దడిగె సత్యనారాయణ తండ్రి దడిగె ఎల్లయ్య దశధినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,ఆలేరు టౌన్ అధ్యక్షులు పుట్ట మల్లేష్, ఆలేరు ఏఎంసీ వైస్ చైర్మన్ గ్యాదపాక నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు ఆకుల స్వామి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు అంగడి అరవింద్, నాయకులు సుధాగానీ సత్యనారాయణ, పప్పుల రాజు, దడిగే రాములు, జన్నే సాయిలు, భైరపాక రాములు, స్కైలాబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## అందాల భామలకు ఆహ్వానం పలికిన వివేరా హోటల్




భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన లో భాగంగా మిస్ వరల్డ్-2025 బుధవారం వరంగల్ పర్యటనకు వెళ్తూ మార్గ మధ్యలో భువనగిరి బైపాస్‌లో వివేర హెూటల్ వి.కన్వెన్షన్‌లో అందాల భామలు మధ్యాహ్నం చేరుకున్నారు. వారికి తెలంగాణ రాష్ట్ర హెూటల్ అసోసియేషన్ అధ్యక్షుడు సద్దివెంకట్ రెడ్డి, వివేర హెూటల్ ఎం.డి.రాఘవేంద్ర రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు స్వాగతం పలికారు. వరంగల్ జిల్లాలోని రామప్ప దేవాలయ సందర్శనకు వెళ్తూ మార్గ మధ్యలో వివేర హెూటల్ ప్రత్యేక బోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి బ్యాచ్‌లో 29 మంది అందాల భామలు హాజరయ్యారు.

### అంగరంగ వైభవంగా జరిగిన

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహెూత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చా రు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహెూత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహెూత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవంలో పాల్గొన్న కుందూరు జానారెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : గొర్ల సైదులు యాదవ్ సంధ్య కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవములో పాల్గొన్న మాజీ సీఎల్పీ నేత కుందూరు జానా రెడ్డి. హాలియా మున్సిపాలిటీ పరిధిలో చిన్ననుమల గ్రామం వాస్తవ్యులు గొర్ల సైదులు సంధ్యా యాదవుల కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవంలో పాల్గొని చిన్నారుల ఆశీర్వదించిన పెద్దలు మాజీ సిఎల్పీ నేత కుందూరు జానా రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్. మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కే.చంద్రశేఖర్, మాజీ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, పిల్లి ఆంజనేయులు గొర్ల ఈదయ, బూడిద గోవిందు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నామ సుప్రియకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు






హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మండలం పరిధిలోని చింతగూడెం గ్రామంలో డీలర్ కూతురు నామ సుప్రియ 8వ సంవత్సరం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి న చింతగూడెం రామడుగు సర్పంచ్‌లు, కార్యదర్శులు సుప్రియ తల్లిదండ్రులు నామ లింగయ్య పద్మ, అన్నయ్య సూర్య కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలప టం జరిగినది. సుప్రియ స్నేహితులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి పేదవాళ్లకు బియ్యం పంపిణీ చేయడం జరిగినది. ఇలాంటి పుట్టినరోజు ఎన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని వేడుకుని దీవించడం జరిగినది.

## టిడిపి మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం కాలేదు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కోదాడ రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశంలో మండల అధ్యక్ష కార్యదర్శులు నియామకం ఏకగ్రీవం అయినట్లు కొంతమంది తన పేరుతో ఇచ్చిన పత్రికా ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నట్టు సమావేశానికి పరిశీలకులుగా వచ్చిన నాతాల రామ్ రెడ్డి బుధవారం ఒక పట్టణంలో తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుండి వచ్చిన అభిప్రాయాలను రాష్ట్ర పార్టీకి తెలియజేస్తానని మాత్రమే తెలిపానని రాష్ట్ర పార్టీ నిర్ణయించిన తర్వాతనే కమిటీని ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో, నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నార్కట్‌పల్లి మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

నల్గొండ జిల్లా బ్యూరో





రోజువారి తనిఖీలలో భాగంగా నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం నార్కెట్‌పల్లి మండలంలో పర్యటించారు. పలు ప్రభుత్వ సంస్థలను, ప్రభుత్వ సిబ్బంది పనితీరును పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ మండలంలోని బ్రాహ్మణ వెల్లేములలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కేంద్రానికి వచ్చిన వరి ధాన్యాన్ని, రికార్డుల నిర్వహణను, ట్రక్ షీట్లను తనిఖీ చేశారు. మూడు, నాలుగు రోజుల్లో ఈ కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు మొత్తాన్ని పూర్తి చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఇందుకుగాను ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసరఫరాల మేనేజర్‌ను ఆదేశించారు. అలాగే బ్రాహ్మణ వెల్లెముల ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి ధాన్యాన్ని నల్గొండలోని రైస్ మిల్ కు అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్ సౌకర్యాలన్నింటి పరిశీలించారు. పెండింగ్ పనులన్నింటిని 15 రోజుల్లో పూర్తి చేసి శాసనసభ్యుల ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ నార్కెట్ పల్లి మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ డాక్టర్ల, సిబ్బంది, పనితీరును, హాజరు రిజిస్టర్లను, మందులు స్టాక్ రిజిస్టర్ అన్నిటినీ పరిశీలించిన అనంతరం ఆసుపత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా ఇక్కడ సిబ్బందికి టాయిలెట్స్ లేవని టాయిలెట్స్ కావాలని, అదేవి ధంగా రోగులకు బెంచీలు కావాలని విజ్ఞప్తి చేయగా జిల్లా కలెక్టర్ నిధులనుండి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, తహసిల్దార్ వెంకటేశ్వరరావు, సంబంధిత సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి సందర్శించి రైతులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ప్రతి రైతు ధాన్యం తప్పక తాళ్లు లేకుండా వడ్లు పట్టుకోవాలి. తేమ శాతం 17 లోపు ఉండాలి. లారీలు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలి. ధాన్యంను మిల్లులోకి పంపాలి. రైస్ మిల్లులకు వచ్చిన లారీలను త్వరగా అన్‌లోడ్ అయ్యే విధంగా తహసీల్దార్ మరియు మండల గిర్దవర్ మిల్లులను సందర్శించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ వెంట తహసీల్దార్ శేషగిరిరావు, డిప్యూటీ తహసీల్దార్ నరసింహారావు, రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్ ఉపేందర్, పిఏసిఎస్ సిఈఓ వెంకటేశ్వర్లు, ఏఈఓ నవనీత, శ్రీకుమార్ సర్వేయర్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

### ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : గ్రామీణ విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. టియుడబ్ల్యూజే (ఐజెయు) చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మండల కమిటీ బుధవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికైన కమిటీ బాధ్యులకు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలను అందేలా చూస్తానన్నారు. ప్రజా సమస్యలను వార్తల రూపంలో ప్రజాప్రతినిధుల, అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించడంలో జర్నలిస్టులు నిర్వహించే బాధ్యత అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యెల్ల బయన్న, జిల్లా కార్యదర్శి పెద్ది నరేందర్, మండల అధ్యక్షుడు మెండే వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు యేళ్ల వెంకన్న, సహాయ కార్యదర్శి కునూరు మధు, సభ్యులు జిట్ట మల్లేష్, అమరోజు వెంకన్న పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌కు రివార్డ్ అందజేసిన ఎస్పీ



చిట్యాల, మేజర్‌న్యూస్ : 21 బైక్ దొంగతనాలను చేసిన దొంగలను పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నార్కట్‌పల్లి పోలీస్ కానిస్టేబుల్ అక్కెనపల్లి విలేజ్ ఆఫీసర్ బండి గిరిబాబు కు బుధవారం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ రివార్డును అందజేసి అభినందించారు.

### మునుగోడు నియోజకవర్గంలో నెలకొన్న

## విద్యుత్ సమస్యలను గుర్తించి నివేదిక ఇవ్వండి

### – ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో నెలకొని ఉన్న కరెంటు సమస్యలను గుర్తించి నివేదిక ఇవ్వాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక ముఖ్య నాయకులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ లో విద్యుత్ శాఖ సీఎండి ముషారఫ్ తో నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి సమావేశమైన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొని వున్న కరెంటు సమస్యలు తీర్చాలని కోరారు. ఈ నేపథ్యంలో బుదవారం తన క్యాంప్ కార్యాలయంలో మండల కేంద్రాలలో ఉన్న కరెంటు ఇబ్బందులను వెంటనే గుర్తించి నివేదిక ఇవ్వాలని వెను వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.వివిధ శుభకార్యాలకు హాజరవ్వడానికి మునుగోడు వచ్చిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడును సర్వతో ముఖాభివృద్ధి చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను స్థానిక నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా మునుగోడు టౌన్ నుండి దుబ్బకాలువకు వెళ్లే రోడ్డు పూర్తికాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే పంచాయతీరాజ్ డిఇ, ఈఈలతో మాట్లాడి వెంటనే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేసే అథారిటీ ఇంకా రాలేదని గట్టుపల్‌కు చెందిన నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడి విషయాలు తెలుసుకున్నారు. వెంటనే రాష్ట్ర డిజిపి జితేందర్ తో ఫోన్లో మాట్లాడి గట్టుప్పల్ పోలీస్ స్టేషన్ ని పూర్తిస్థాయిలో ఎఫ్ఐఆర్ అథారిటీ కల్పించాలని, చండూరు రెవెన్యూ డివిజన్ అయినప్పటికీ ఇంకా పోలీసు డివిజన్ కాలేదని (డి.ఎస్.పి) వెంటనే పోలీస్ డివిజన్ ఏర్పాటుచేసి డీఎస్పీ పోస్టును మంజూరు చేయాలని కోరారు. వెంటనే నివేదిక తెప్పించుకొని పరిశీలించి పూర్తి చేస్తామని డిజిపి ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ మండలాల ముఖ్య నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలను అందించే విద్యా సంస్థ జీనియస్

### – జీనియస్ విద్యార్థులకు సన్మానం

భువనగిరి, మేజర్‌న్యూస్ : సీబీఎస్ఈ బోర్డు ప్రకటించిన పదవ తరగతి వార్షిక ఫలితాలలో స్థానిక జీనియస్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి తమ ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా బుధవారం 10వ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఆవరణంలో వారికి పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి ,చైర్మన్ పడాల శ్రీనివాస్, డైరెక్టర్ తోట శ్రీధర్ వారిని శాలువాతో సన్మానించి జ్ఞాపికలు బహుకరించి అభినందించారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి వరస విజయాలతో ముందుకు సాగుతూ జిల్లాలో ఉత్తమ విద్యాసంస్థగా నిలిచింది అనడానికి మా విద్యార్థుల ఫలితాలే నిదర్శనం అన్నారు. విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మా సంస్థలో అన్ని వసతులను సమకూరుస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి.స్వర్ణలత, కే.శ్రీకాంత్, కే.కృష్ణకుమార్, ఉపాధ్యాయులు సిహెచ్ విజయ, లావణ్య, కీర్తి, రాజేశ్వరి, సౌజన్య తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

